www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
13 డిసెంబర్ 2023
పేజీలు 8

# నమస్తే తెలంగాణ నిపుణ

Guide to Excellence

nipuna

Every Wednesday Free Suppliment



నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# ఫ్యాషన్ కోర్సులు @ నిఫ్ట్

## నిఫ్ట్ -2024 అడ్మిషన్స్



ప్రస్తుత ప్రపంచంలో ఫ్యాషన్ డిజైనింగ్‌కు విపరీతమైన క్రేజ్ ఉంది. వయస్సుతో నిమిత్తం లేకుండా అందరూ ఫ్యాషన్‌గా జీవించాలని కోరుకుంటున్నారు. దీంతో ఈ రంగానికి డిమాండ్ పెరుగుతుంది. ఇంటర్ పూర్తయ్యాక సంప్రదాయ కోర్సులు కాకుండా ఫ్యాషన్ టెక్నాలజీ చదివితే మంచి భవిష్యత్తు ఉంటుంది. ఈ రంగంలో రాణించాలనుకునే వారికి నిఫ్ట్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ) వరం లాంటిది. ఫ్యాషన్ డిజైనింగ్‌లో డిగ్రీ, పీజీ కోర్సుల ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఆ వివరాలు సంక్షిప్తంగా..

### నిఫ్ట్

- కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రిత్వశాఖ పరిధిలో 1986లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్)ని ఏర్పాటు చేశారు. సౌందర్య, సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో దీన్ని ప్రారంభించారు. దీనికోసం యూఎస్‌ఏలోని ఫ్యాషన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎఫ్ఐటీ) నుంచి స్కాలర్స్‌ను భాగస్వామ్యం చేశారు.
- ప్రస్తుతం దేశంలో 18 నిఫ్ట్ క్యాంపస్‌లు ఉన్నాయి.
- నిఫ్ట్-2024 విద్యాసంవత్సరానికి బీ.డిజైన్, బీ.ఎఫ్.టెక్నాలజీ, మాస్టర్ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.

### బ్యాచిలర్ ప్రోగ్రామ్స్ (బీ.డిజైన్)

- యాక్ససరీ డిజైన్
- ఫ్యాషన్ కమ్యూనికేషన్
- ఫ్యాషన్ డిజైన్
- నిట్‌వేర్ డిజైన్
- లెదర్ డిజైన్
- టెక్స్‌టైల్ డిజైన్
- బ్యాచిలర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (బీఎఫ్ టెక్)- నాలుగేండ్లు.

### మాస్టర్ ప్రోగ్రామ్స్ (రెండేండ్లు)

- డిజైన్
- ఫ్యాషన్ మేనేజ్‌మెంట్
- ఫ్యాషన్ టెక్నాలజీ

### ఎవరు అర్హులు ?

**బ్యాచిలర్ ప్రోగ్రామ్స్**

- ఆగస్టు 1 నాటికి 24 ఏండ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీలకు వయోపరిమితిలో ఐదేండ్లు సడలింపు ఉంటుంది.

**విద్యార్హతలు:** గుర్తింపు పొందిన బోర్డు లేదా సంస్థ నుంచి ఇంటర్ లేదా 10+2 ఉత్తీర్ణత.

- మాస్టర్ ప్రోగ్రామ్స్ (ఎం.డిజైన్, ఎం.ఎఫ్.ఎం, ఎం.ఎఫ్.టెక్నాలజీ)
- ఎటువంటి వయోపరిమితి లేదు.
- ఎం.డిజైన్ ప్రోగ్రామ్‌కు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత లేదా నిఫ్ట్/ ఎన్ఐడీ నుంచి అండర్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (కనీసం మూడేండ్లు) ఉత్తీర్ణత.
- **ఎం.ఎఫ్.ఎం ప్రోగ్రామ్:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత.
- **బీ.ఎఫ్.టెక్నాలజీ కోర్సు:** బీఈ/బీటెక్ లేదా బీ.ఎఫ్.టెక్నాలజీ కోర్సు ఉత్తీర్ణత.

**ఎంపిక విధానం (అన్ని కోర్సులకు)**

- యూజీ డిజైన్ ప్రోగ్రామ్స్‌కు జనరల్ ఎబిలిటీ టెస్ట్ (గ్యాట్). ఇది కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహిస్తారు. లాంగ్వేజ్ టెస్ట్ (ఇంగ్లిష్/హిందీ), జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, కేస్ స్టడీస్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు.

**నిఫ్ట్ క్యాంపస్‌లు**

- బెంగళూరు
- హైదరాబాద్
- డామన్
- కన్నూర్
- పట్నా
- రాయ్‌బరేలీ
- భోపాల్
- భువనేశ్వర్
- జోధ్‌పూర్
- కోల్‌కతా
- ముంబై
- షిల్లాంగ్
- గాంధీనగర్
- చెన్నై
- కాంగ్రా
- పంచకుల
- న్యూఢిల్లీ
- శ్రీనగర్

**ముఖ్య తేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** జనవరి 3 (యూజీ, పీజీ), ఫిబ్రవరి 29 (పీహెచ్‌డీ)
**వెబ్‌సైట్:** https://nift.ac.in

3
శిల్పకళ.. భౌతికతకు గాంధార ఆధ్యాత్మికతకు మధుర

5
రూపాయి అంతర్జాతీయీకరణ అవకాశాలు - అవరోధాలు

7
భారతీయ భాషలను 'వెర్నాక్యులర్స్' అని పిలిచినవారు?
